విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 6, ఏప్రిల్ 2024 4పేజీలు

ఓటరు సందేహాల నివృత్తికి కాల్ 1950

- కలెక్టరేట్లలో ప్రత్యేక సేవా కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర - కొండాపురం :: రాష్ట్రంలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారా ? అయితే ఓటర్ల జాబితాలో మీ పేరు ఉందా? లేదా? ఉంటే ఎక్కడ ఉంది? లేకుంటే ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అనే విషయాలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం 1950 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఈ కాల్ సెంటర్ ఏర్పాటు చేయబడి ఉంది. ఎక్కడి నుంచైనా ఫోన్ చేసి ఓటరు జాబితాలో ఓటు ఉందా? లేదా? పోలింగ్ కేంద్రం వివరాలు, బూత్ లెవెల్ అధికారుల ఫోన్ నెంబర్లు, ఓటర్ గుర్తింపు కార్డు నందు సవరణలు, ఓటరు గుర్తింపు కార్డుకు మొబైల్ నెంబర్ జత చేయడం, అడ్రస్ మార్పులు, ఓటరు దరఖాస్తు స్థితి, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడం తదితర విషయాలకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఏ నియోజక వర్గము నుంచి ఫోన్ చేస్తే అదే నియోజకవర్గానికి సంబం ధించిన కేంద్రాలకు కాల్ వెళ్లేలా అధికారులు ఏర్పాటు చేశారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి. అలానే ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలి.

జల రవాణాకు ప్రాధాన్యత

-పోర్టు సిఓఓరాజన్ బాబు వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : భారతదేశంలో జలరవాణాలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్నదన్నారు శుక్రవారం 61వ జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా అదాని కష్ణపట్నంపోర్ట్ లో మెరైన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి ఓ ఓ రాజన్ బాబు మాట్లాడుతూ జల రవాణాకు ప్రత్యేకత ప్రాధాన్యత కలిగి ఖండాంతరాలు దాటి జల మార్గం ద్వారా రవాణా నిర్వహించడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ రవాణా జరుగుతుందనితెలిపారు ముఖ్యంగా పర్యావరణానికి హానికలకుండా సరుకు రవాణా జరుగుతుందని తెలిపారు. భారతదేశ షిప్పింగ్ పరిశ్రమను పునరుద్ధరించడంలో సహాయపడిన భారతీయ పారిశ్రామికవేత్తలను గౌరవించడానికి 1964లో జాతీయ సముద్రయాన దినోత్సవం స్థాపించ బడింది.మారిటైమ్ ఇండియా విజన్ 2030 ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యం కలిగి ఉన్న మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచడం కూడా దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో కెప్టెన్ రజిత్ గార్గ్, కెప్టెన్ సాహూ, జునీద్, గణేష్ శర్మ, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కు వినియోగించుకోవడం కనీస బాధ్యత:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం చేజర్ల మండలంలో కలెక్టర్ పర్యటించారు. చేజర్ల ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఓటర్ల చైతన్యపరిచే కార్యక్రమం (స్వీప్)లో పాల్గొని గిరిజనులకు ఓటుహక్కు ప్రాధాన్యత, వినియోగించు కోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నో అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పౌరులందరికీ ఓటు హక్కు ఒకేసారి కల్పించబడలేదని, స్వాతంత్రం వచ్చిన తర్వాత అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగంలో కుల మతాలకు అతీతంగా18 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూతమఓటు హక్కును వినియోగించుకోవడం కనీస బాధ్యతగా భావించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. బూత్‌లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి మీ పోలింగ్ కేంద్రం ఎక్కడ వుందో తెలుపుతారని, ఓటరు స్లిప్ అందజేస్తారని కలెక్టర్ చెప్పారు. ఇంకా ఓటరుగా నమోదు కాని18సంవత్సరాలు నిండిన వారు ఈనెల14లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ప్రతిఒక్కరూ తమ విలువైన ఓటును స్వేచ్ఛగా, నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. బోడిపాడు గ్రామంలో పోలింగ్ కేంద్రం తనిఖీ: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చేజర్ల మండలం బోడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు.పోలింగ్ కేంద్రంలో గతంలో జరిగిన సంఘటనలు, చేపట్టిన, చేపట్టాల్సిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి మధులతను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల పరిధిలోని ఓటర్లందరూ భయం లేకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్అధికారిమధులత, పోలీస్ఇన్స్పెక్టర్, తహసిల్దార్, ఎండిఓ స్థానిక అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

నేలను చూస్తున్న నిఘా నేత్రాలు-పట్టించుకోని అధికారులు



విశాలాంధ్ర-చిట్టగుంట : నిత్యం నేరస్తుల కదలికలు అక్రమ రవాణా నిజనిర్ధారణ కోసం ఏర్పాటుచేసిన నిఘ నేత్రాలు బోగోలు కూడలిలో నేల చూస్తున్నాయి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగించేందుకు వినియోగించే వాహనాల రాకపోకలు కొత్తవ్యక్తుల సంచారం మద్యం, మనీ, మత్తుపదార్థాల రవాణాని గుర్తించేందుకు నిత్యం రద్దీగాఉండే బోగోలుకూడలిలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలు నేల చూస్తుండడంపై పలువిమర్శలు వస్తున్నాయి ఎన్నికల సమయంలో కూడా వాటిని సరి చేయక పోవడంతో పాటు రైల్వే గేటు సమీపంలో సాయంత్రం సమయాల్లో భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా ఆ ప్రాంతంలో పోలీసు సిబ్బంది మచ్చుకైన కానరావడం లేదు. ఆటోల నియంత్రణ బజారులో రోడ్డుపై ఇబ్బడి ముబ్బడిగా నిలిచి పోతున్న వాహనాలు భారీ ధాన్యం లారీలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంపై చర్యలులేవు ఇకనైనా పోలీసుశాఖ స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సామాజిక పోరాట యోధుడు జగ్జీవన్ రామ్

సిపిఐ, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : సామాజిక విప్లవ పోరాట యోధుడు, సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. పేదరికంలో పుట్టి అకుంఠిత దీక్షతో సుదీర్ఘ కాలం భారత పార్లమెంటులో 40 సంవత్సరాలు పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడ వ్యవహరించారన్నారు. కుల వివక్ష ఎదుర్కొనడంతో మానసిక క్షోభకు గురైన, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన జన హృదయ నేత అని కొనియాడారు. సమసమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడు, దేశాభివృద్ధికి ప్రగతికి బాటలు వేసిన జాతి అణిముత్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి కొప్పర్తి నాగారాజు, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి జి.రవి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కావలికి ముఖ్యమంత్రి జగన్

- వైసీపీకి జలక్ ఇచ్చిన మూడు గ్రామాలు - టీడీపీ లో చేరిన వంద కుటుంబాలు

విశాలాంధ్ర - కావలి : సీఎం జగన్ సిద్ధం సభకు కావలికి వస్తున్న వేళ అధికార వైకాపాకు మూడు గ్రామాల ప్రజలు జలుక్ ఇచ్చారు. కావలి మండల కన్వీనర్ ఆవుల రామకృష్ణ నేతృత్వంలో గ్రామ నాయకులు ఆవుల సుబ్రమణ్యం, స్వాములు, పెద్ద వెంకయ్య, చెంచంగారి చిట్టిబాబు, ప్రళయకావేరి యనాది, వావిళ్ళ గోవిందు, కొండూరు జాలయ్య తదితరుల నేతృత్వంలో వెంకటేశ్వర పురం, లక్ష్మీ పురం, ఆదినారాయణ పురం గ్రామాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు తరలి వచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపాయి. శుక్రవారం ముసునూరు టీడీపీ కార్యాలయంలో టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నాపై, పార్టీపై నమ్మకం ఉంచి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. పదేళ్ళ ఎమ్మెల్యే గా ఉన్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

లోపలి పేజీలలో.....

కంటైనర్ టెర్మినల్‌పై మాట తప్పిన మంత్రి:సోమిరెడ్డి ......4లో

ప్రముఖ న్యాయవాది పులి బలరామయ్య మృతి ......4లో

నేడు కావలికి ముఖ్యమంత్రి జగన్

(మొదటి పేజీ తరువాయి) ప్రజల సమస్యలు గాలికొదిలి సహజ వనరులను దోచుకునేందుకే సమయం వెచ్చించారని విమర్శించారు. 30 గ్రామాల ప్రజలకు రహదారి మార్గమైన తుమ్మల పెంట రోడ్డును కమీషన్లకు కక్కుర్తి పడి వదిలేశారని దుయ్యబట్టారు. ట్రంక్ రోడ్డుకు అదే గతి పట్టించారన్నారు. అది ఒక్కటే కాదు అనేక ప్రజా సమస్యలు గాలికి వదిలి గ్రావెల్, సముద్ర ఇసుక, చెరువుల్లో మట్టి, రియల్ దందాలు ఇలా అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ప్రశ్నించిన వారిని వేధించి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసారని ఆరోపించారు. పలు ఘటనలను ప్రస్తావిస్తూ ప్రజల రక్షణ బాధ్యతలు చూడాల్సిన ఎమ్మెల్యే భక్షకుడిగా అవతారం ఎత్తారని చెప్పారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. నెల రోజులు అప్రమత్తంగా ఉండి నలుగురికి చెప్పి సైకిల్ గుర్తుకు ఓటు వేయించాలని తనను ఎమ్మెల్యే గా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ఆయన వివరించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలోని పొట్లూరు గ్రామాల్లో కందుకూరు వైసీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా పొట్లూరు మెయిన్ రహదారి నుండి పొట్లూరు గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆత్మీయ సమావేశం లో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించి సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలని కోరారు. పార్లమెంటుకు విజయసాయిరెడ్డిని కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మధుసూదన యాదవ్ ఇరువురికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు సంక్షేమం అందించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాసేవకు పునరంకితం కావాలంటే వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపిస్తే శాంతి భద్రతలను కాపాడే భరోసా మేము ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్సీ ఎస్టీ ప్రజల సహకారం నిండుగా మెండుగా మనకు లభిస్తుందన్న జగన్మోహన్ రెడ్డి మాట ప్రకారం కందుకూరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేయమన్నారు మీరు చూపే ప్రేమ అభిమానాలే నా గెలుపుకు సోపానాలుగా మారుతాయని తెలిపారు . పూలమాలలతో బాణాసంచి కాల్చి ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలోఎంపీపీ పులి రమేష్, జడ్పిటిసి బాపిరెడ్డి, మండల కన్వీనర్ కాపురిలూకృష్ణ యాదవ్, పూసపాటి సుబ్బరాజు,పూసపాటి వెంకటేశ్వర్లు,చలంచర్ల శీను,రామరాజు, సాంబశివరాజు, జైపాల్,ఈర్ల వెంకటేశ్వర్లు, పాటివెంకటేశ్వర్లు, బిల్లా రమణయ్య, గొర్ల రమేష్,గాజుల కిషోర్ తదితర నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో పాప కన్ను

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని తెగచర్ల సచివాలయ పరిధిలోని తెగచర్ల, గెరిమిన పెంటలో గ్రామంలో శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గ వైస్సా ర్సీపీ పార్టీ శాసనసభ అభ్యర్థి నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని రాపూరు మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జీ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, మండల నాయకులు దుగ్గిరెడ్డి నార సింహారెడ్డి,కేతా సుబ్బారెడ్డి,కలపాటి మధుసూదన్ రెడ్డి,ఎంపి టిసి బుజ్జి రెడ్డి,గోళ్ళ కొండయ్య, రేవూరు వరబాబు, తెగచర్ల స్థానిక నాయకులు కలిసి ఇంటింటా తిరు గుతూ ప్రజలకుమరింత సంక్షే మం, అభివృద్ధి అందా లంటే మరొకసారి జగనన్నను ఆశీర్వదించాలని, ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను 99.5 శాతం నెరవేర్చిన ఘనత కేవ లం సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని, ఇం టింటికి ప్రచార ఎన్నికల కార్యక్ర మం చేపడుతూ ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి వెంకటగిరి నియోజక వర్గం ఎమ్మెల్యే గానేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని, తిరుపతి జిల్లా పార్ల మెంట్ సభ్యులుగా మద్దెల గురు మూర్తిని,అలాగే సిఎం జగన్ మోహ న్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని కోరుతూ ఇంటింటా తిరిగి తెలియజెసారు.

ఎస్టియు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-నెల్లూరు : ఎస్టియు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు వీణా విజయరామరాజు వర్ధంతి, బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు శుక్రవారం సిపిఐ కార్యాలయం నందు ఎస్టియు నెల్లూరు జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నసిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన వ్యక్తిగా దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్పగా చేసిన వ్యక్తిగా జీవితమంతా దేశ సేవకే అంకితం చేసి నవ భారత నిర్మాణంలో నాలుగు దశాబ్దాలుఅవిరాళ కృషి చేసిన బాబు జగజ్జీవన్ పాత్ర చిరస్మరణీయ మైనది అని అన్నారు. జిల్లా అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూఉపాధ్యాయుల పట్ల ,ఎస్టియు పట్ల వారికున్న నిబద్ధత అసమాన్యం.అనేకఉద్యమాలు త్యాగాలతో అనేక సౌలభ్యాలునేటి తరానికిసాధించి పెట్టారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడిన మహానుభావుడు కీర్తిశేషులు మీనా విజయరామరాజు ఇప్పటికీమరణించి24సంవత్సరాలు అయినాఆయనత్యాగాలు ,జ్ఞాపకాలు ఇంకామనవెన్నంటేఉన్నాయి. ఉప ప్రధానిబాబుజగజ్జీవన్నుస్మరించిమాట్లాడుతూ ఆయన నాయకత్వ పటిమ నేటి సమాజానికి ఆదర్శనీయం. జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజ మనోహర్ మాట్లాడుతూ శాసనమండలి మాజీ సభ్యులు ఉపాధ్యాయ ఉద్యమ ద్రవతారఉద్యమమేఊపిరిగా ,పోరాటమే తన ప్రాణంగా ,కార్యకర్తల తన కుటుంబ సభ్యులుగా, తుది శ్వాస వరకుఉపాధ్యాయసంక్షేమానికి సామాజిక న్యాయానికి పరితపించిన చైతన్య మూర్తి వీణ విజయరామరాజు నికొనియాడటం జరిగింది. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుపి సుమన్ మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయ లోకానికి వీణా విజయరామరాజు ఆదర్శంగా తీసుకోవాలని, బాబు జగజ్జీవన్రామ్కార్యదక్షతను ,మహోన్నత నాయకత్వం, వ్యక్తిత్వం నేటి సమాజానికి ఆదర్శమని మాట్లడటం జరిగింది.ఈకార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులుజి నారాయణరెడ్డి, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

సెంట్రీఫ్యూస్ కాంపోనెంట్ సపరేటర్లు విరాళం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా శాఖ రక్త కేంద్రం కు ఏపీ రాష్ట్ర రెడ్ క్రాస్ సమన్వయ అధికారి బివిఎస్ కుమార్ సమన్వయము తో సీ.ఈ.వో. తిరుమూరు ప్రవీణ సుమారు 42 లక్షల విలువ కలిగిన సెంట్రీఫ్యూస్ కాంపోనెంట్ సపరేటర్లు విరాళముగా అందచేశారు. రెడ్ క్రాస్ రక్త కేంద్రం కు అవసరమైన ప్లాస్మా కు సంబందించిన కిట్లును పరికరములను అందచేయుటకు తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేశారు.రాష్ట్ర సమన్వయ అధికారి నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ నందు జరుపబడుతున్న రక్త కేంద్రమును, స్పాస్టిక్స్ సెంటర్లు క్యాన్సర్ హాస్పిటల్ ను సందర్శించి, వారికి రాష్ట్ర శాఖ ఛైర్మన్ జనరల్ సెక్రెటరీ ద్వారా అన్నీ విధములుగా సహాయసహకారాలనుఅందించుటకు కృషి చేస్తామని, సిఎస్ఆర్ ప్రోగ్రాంల ద్వారా నెల్లూరు జిల్లా ప్రాజెక్టుల అభివృది కొరకు విరాళాలు సేకరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.రక్త కేంద్ర కన్వీనర్ సిహెచ్ అజయ్ బాబు సెంట్రీఫ్యూస్ కాంపోనెంట్ సపరేటర్లు విరాళముగా అంద చేసిన తిరుమూరు ప్రవీణ ని సహకరించిన బివిఎస్కుమార్ని సత్కరించి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా కార్యదర్శి పి. మస్తానయ్య, మోర్గ్ కన్వీనర్ ఎ.సాయి రామ్, ఎస్ఎస్జిమెడికల్స్ కన్వీనర్ యు.మురళీకృష్ణ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టియు కార్యాలయం లో

కామ్రేడ్ వీణా విజయరామరాజు వర్ధంతి

బాబు జగజ్జీవన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతీయ కార్యాలయంలో జోన్ కన్వీనర్ పెద్దగుంట అధ్యక్షతన ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు, శాసనమండలి మాజీ సభ్యులు కామ్రేడ్ వీణ విజయరామరాజు వర్ధంతి మరియు అనుగారిన వర్గాల ఆశాజ్యోతి ,భారతదేశ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ జయంతి కార్యక్రమాలు ఎస్ టి యు కార్యాలయం కందుకూరు నందు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పిట్టిపిస్తయ్య, జిల్లా కౌన్సిలర్ మేకల మోహన్ రావు, జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాసులు, నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్, కందుకూరు మండల అధ్యక్ష ,ప్రధాన కార్య దర్శులు గల్లా వెంకట్రావు, ఎస్ కే ఆరిఫ్‌బీ ఒలేటివారి పాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేపీ జాన్సన్ ,ఎస్కే బాబుబీ లింగసముద్రం మండలం అధ్యక్ష, ఆర్థిక కార్యదర్శులు నర్రా రామయ్య ,విజయ్‌బీ టి .తిరుపాలు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రావు జయంతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కందుకూరులోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు డివిజన్ అధ్యక్షులు జడ రాములు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలు మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారు దేశానికి ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు మాదిగ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు వరల దేవదాసు మాదిగ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు నిరంజన్ మాదిగ విలియం మాదిగ కిరణ్ మాదిగ పోతులూరి మాదిగ జగబేద్ మాదిగ పాల్గొన్నారు.

కమ్మవారి పాలెంలో టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-జలదంకి: మండలం లోని కమ్మవారిపాలెం గ్రామంలో జలదంకి టిడిపి మండల నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకర్ల ప్రమీలమ్మ, టిడిపి మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి,అప్పల నాయుడు,మునగాల తిరుమలరెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి వంటేరు జయ చంద్రారెడ్డి,మందపల్లి మాల్యాద్రి ,కంచర్ల వినోద్, మధు,కరియావుల అప్పలనాయుడు ,పరిమి ప్రతాప్ ,మలినేని హరిబాబు, మునగాల వెంకటేశ్వర రెడ్డి, చిన్నయ్య, గద్దే బ్రహ్మయ్య, మలినేని బాలకృష్ణ ,పరిమి శ్రీహరి నాయుడు,కొర్రపాటి రామారావు, గంటా అశోక్, మునగాల తిరుమలరెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, వంటేరు రాకేష్ రెడ్డి, లక్ష్మణ్, మధుసూదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి , నిమ్మలపల్లి రామ చైతన్య, తెలపోలు రమేష్, రామ్మూర్తి,టిడిపి మహిళలు, జనసేన నాయకులు, బీజేపీనాయకులు పాల్గొన్నారు

జగనన్న బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కావలిలో శనివారం జరగనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రెడ్డి సీఎం ఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం ఆయన స్థానిక లేఖలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రతో ప్రజలతో మమేకమై ఎందుకు ప్రారంభించారు అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు నాయకులను కార్యకర్తలను చైతన్య పరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. కావలి లోని బైపాస్ మహేంద్ర లేఅవుట్ లో మధ్యాహ్నం మూడు గంటలకు సభ జరుగు తుందని తెలిపారు కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలన్నారు

బాండ్ పోయినది

శ్రీనివాస్ నేలనూతల S/o బలరామమూర్తి,ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు. ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లోనినా యొక్క బాండు నెంబర్:23205, ఇల్లు మారుతుండగా బాండు మిస్సయినది ఎవరికైనా దొరికినచో తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుంది.

ఇట్లు
శ్రీనివాస్ నేలనూతల
ఫోన్ నెం: 9701352365

చంద్రబాబు చేసిన తప్పు క్షమించరానిది:విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వృద్ధులు, ఆరోగ్యంసరిలేని వారు, దివ్యాంగులకు ఇంటి వద్దకు పెన్షన్ రాకుండా చేసి తెలుగుదేశం అధినేత చంద్రబాబు క్షమించరాని తప్పిదం చేశాడని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి మండిపడ్డారు. నగరంలో రామ్మూర్తి నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండలం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బద్దెపూడి రవీంద్ర, రుక్మిణి దంపతులు నెల్లూరు ఎంపీ, రూరల్ నియెజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.రవీంద్ర దంపతులకు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, అనంతరం విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రతి నెలా పెన్షన్ తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు పడేవారు కాదని, వాలంటీర్లు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించేవారని అన్నారు. ప్రజలు ఈఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రుక్మిణి, రవీంద్ర దంపతులకు పార్టీలో, ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. బద్దెపూడి రవీంద్ర మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామనిఅన్నారు. స్రవంతిజయవర్ధన్ మల్లిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మల్లిరెడ్డి కోటారెడ్డి, మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

దళితుడిని కించపరచడం బాధాకరం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షుడు స్పష్టం దళితుడికి ఎమ్మెల్యే సీటు ఇవ్వడంపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు కించ పరచడం బాధాకరమని జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావూరి జయకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జర్నలిస్టు భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శింగనమల టిప్పర్ డ్రైవర్ను జగనన్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేయిస్తుంటే నారా చంద్రబాబు అనేక విమర్శలు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదు అని హెచ్చరించారు. ఎంఏబిఈడి చేసిన దళితుడిని కించపరచడం అవమానపరచడం బాధాకరం కాబట్టి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

సారూ! నన్ను జర గుర్తించుకోండి

విశాలాంధ్ర-బిట్రగుంట: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాల ఊసే బోగోలు మండలంలో కానరాలేదు. శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు పాఠశాలలకు సెలవులు ప్రకటించినప్పటికీ మండలంలో ఎక్కడ ప్రజా ప్రతినిధులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన పాపాన పోలేదు. కనీసం సెలవు ఎందుకు ప్రకటించారు జ్ఞాపకం చేసుకోలేనంత పని ఒత్తిడిలో మునిగిపోయారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త అంటరానితనం నిర్మూలనకు నడుం బిగించిన జగ్జీవన్ రామ్ ను ప్రజా సంఘాలు ప్రభుత్వ పాఠశాలలలో నైనా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బాబు జగజ్జీవన్ రాంకు ఇంటూరి నివాళులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అనంతరం పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద, జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, కావలి ఏసుదాసు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, ఉచ్చులూరి సుబ్బారావు, అక్కిలగుంట ఆశీర్వాదం, అక్కిలగుంట వరయ్య, బద్దిపూడి శికామణి, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి ప్రమోద్, కంసాని మయూరి, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, గోగినేని శివరామయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ర్ాపూరు : సైదాదుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామ, ఎం ఆర్ పిఎస్ నాయకులు ఏ.నాగయ్య కె.రమణయ్య, ఎస్.శీనయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిం ద రంగయ్య మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, 40 ఏళ్ళు పార్లమెంటులో ఉండి కేంద్ర మంత్రిగా ఈ దేశానికి ఎన్నో సేవలు అందించారని దళితు బహుజనుల ఉద్ధరణకు ఎన్నో చట్టాలు తీసుకొచ్చారని అటువంటి మహనీయుడికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఎస్ మనోహర్, ఎస్ శ్రీహరి, కే అంకయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరులో 6వ వార్డ్ లో పట్టణ కన్వీనర్ రఫీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకట సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

టిడిపి ఆధ్వర్యంలో

ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-లింగసముద్రం : స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు దివంగత ప్రజా నేత డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన ఈ భారతజాతికి చేసిన సేవలు గురించి కొనియాడారు కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎంకు ఓటేయండి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేసే సిపిఎంకు ఓటేసి గెలిపించాలని 53,54వ డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో ఇంటింటి ప్రచారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలుస్తూ,ఆప్యాయంగా ఓటు అడుగుతూ ముందుకు ప్రచారం ముందుకు సాగింది. వామపక్షాల కూటమిని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని, నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి సిపిఎంకు ఓటెయ్యాలని మూలం రమేష్ కోరారు. నిరుద్యోగుల సమస్యల పై పోరాడిన సిపిఎంఅభ్యర్థిని గెలిపించండన్నారు. డివైఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి బీపీనరసింహ స్థానిక యువతను అభ్యర్థించారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్: కాకర్ల సురేష్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : స్వాతంత్ర సమరయోధుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సీతారాంపురం మండల కేంద్రం లోని బస్టాండ్ సెంటర్లో ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో, టిడిపి క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్ అధ్యక్షతన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త రాజకీయవేత్త ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు యూనిట్ ఇన్చార్జి వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు తెలుగు యువత అధ్యక్షులు చింతల శ్రీనివాసులు సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నేలటూరు జాషువా జమ్మలమడుగు ఇజ్రాయిల్ గాజులపల్లి చంద్రారెడ్డి పిడుగు రమేష్ కలివేల బాలస్వామికే విజయ్ కిరణ్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చక్రాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు: ఈనెల 7వ తేదీ మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినమున ఉదయం 10 నుండి ప్రముఖ జ్యోతిష్యాస్త్ర పండితులు పట్టణ ప్రముఖులు పినాకిని విద్యాపీఠ గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులుచే క్రోధి నామ సంవత్సర చైత్రమాస శుద్ధ పాడ్యమి నాడు నూతన పంచాంగ పఠనము కావించబడును కార్యక్రమముకు మీరందరూ కార్యక్రమములనువిజయవంతం చేయవలసినదిగా ఆది శంకర ధ్యాన మందిర కమిటీ అధ్యక్షుడు చక్రాల వారిట్రస్ట్ తరుపున మేనేజర్ చక్రాల ఆనంద కుమార్ ఒక ప్రకటన ద్వారా కోరారు.

ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్రాం జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మూలే వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. ఆయన ఈ దేశానికి చేసిన సేవ మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి జిల్లా వక్తబోర్డు డైరెక్టర్ గడాల్సి ఎద్దాని వార్డ్ నెంబర్ ఉప్పుటూరు శీను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుటూరి వెంకటరమణ సలీం పెంచలయ్య ప్రసాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్రావు విద్యార్థులతో కలిసిఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

బాబూజగ్జీవన్‌రాం సేవలు స్ఫూర్తిదాయం:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినగొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగరంలోని వేదాయపాలెం కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, అన్నివర్గాలు ఆనందంగా జీవించాలని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గొప్ప పరిపాలనాదక్షుడు జగ్జీవన్‌రాం అని, ఆయన ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చారని అన్నారు. వారినిస్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర–బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీ రింగ్ కళాశాలలో 16వ వార్షికోత్సవం గురు వారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విక్రమసింహపురి యూనివర్సిటీ నెల్లూరు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి, గెస్ట్ ఆఫ్ ఆనర్స్ గా డాక్టర్ సి.హెచ్ ప్రదీప్ రెడ్డి, డీన్ ఆఫ్ విఐటి అమరావతి, మరియు శ్రీమతి అనురాధ తోట, సీఈవో ది బ్లాక్ బగ్స్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రిన్సిపల్ ప్రస్తుత అకడమిక్ ఇయర్ రిపోర్టును ప్రజెంట్ చేశారు. తర్వాత ప్లేస్మెంట్ అధికారి ప్లేస్మెంట్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. తదనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు దేశంలోగాని విదేశాలలోగాని వారికిగల ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్యలో గల అవకాశాలు, సాంకేతిక విద్యలో గల పరిశోధన కేంద్రాలు గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత అకడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులలో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ గా ఎంపిక చేసిన కె.తిరుపతి (సి. ఎస్.ఇ) మరియు ఆర్. పూజిత (ఈసీఈ) వారికి బహుమతులను అందజేశారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు తల్లిదండ్రులు శ్రేయోభి లాషులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: డిఆర్ఓ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూఆ మహనీయుని ఆశయ సాధనకోసం దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్‌పై మాట తప్పిన మంత్రి:సోమిరెడ్డి

విశాలాంధ్ర–ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ వ్యాపారంచెన్నైకి తరలిపోయే పరిస్థితి వస్తే తాను ముందుండి అడ్డుకుంటానని హామీ ఇచ్చిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నేడు కంటైనర్ టెరిమినల్ పూర్తిగా తరలించడమే కాకుండా, స్థానికులకు ఉపాధి కూడా కోల్పోయే పరిస్థితి వచ్చిందని మంత్రి మాత్రం దానిపై స్పందించకపోవడం విచారకరమని టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ముత్తుకూరు మండల కేంద్రంలో ని గొల్ల వీధి కి చెందిన మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు సోమిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే స్థానిక మసీదులు రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం కొత్త దళితవాడలో పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ వ్యాపారాన్ని ఆదా నీ కంపెనీ చెన్నైలోని తన సొంత పోర్ట్ అయిన కట్టుపల్లి తరలించే ప్రయత్నాలు చేసినప్పుడు తాము కార్మికుల పక్షాన ఉండి పోరాటం చేయడం జరిగిందన్నారు. కంటైనర్ క్రిమినల్‌లో పనిచేసే ఉద్యోగులను సైతం ఆదాని కంపెనీ కట్టుపల్లి పోర్టుకు తరలించేసింది అన్నారు. అలా వెళ్ళని వారిపై రాజీనామాలు చేయండి అంటూ ఒత్తిడి తీసుకొస్తుంది అన్నారు. పార్టీలోకి కాకాని గోవర్ధన్ రెడ్డి పై వ్యతిరేకతో అనేక మంది అన్ని మండలాలలో నుండి వచ్చి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిబొమ్మి సురేంద్ర,మండల అధ్యక్ష కార్య దర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, ముని రెడ్డి, ఏ కొల్లు కోదండ రామయ్య, అక్కయ్య గారి ఏడుకొండలు,సుంకర శ్రీనివాసులు, బొ లిగర్ల శ్రీను, మహేష్ నాయుడు, షఫీ ఉల్లా, కొత్తపల్లి రమేష్ కుమార్, విష్ణువర్ధన్ రావు, దువ్వూరు మహేష్, ఎల్లం గారి రమణయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కవిసమ్మేళనంలో
గుత్తా హరికి ఉగాది సత్కారం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ కవి, రచయిత, సామాజిక కార్యకర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు శుక్రవారం నెల్లూరులో ఉగాది సత్కారం అందుకున్నారు. క్రోధి నామ ఉగాదిని పురస్కరించుకుని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో స్వీయ కవితాగానం చేశారు. ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా, అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవాసంస్థ "శ్రీశ్రీ కళావేదిక" జాతీయ ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా గుత్తా హరి విశేష సేవలందిస్తున్నారు. కేంద్రప్రభుత్వ ఉన్నతవిద్యాశాఖ, విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారతీయ భాషా సంస్థ - ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం శుక్రవారం నిర్వహించిన క్రోధినామ ఉగాది జాతీయ కవి సమ్మేళనానికి సంస్థ డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన కవి గుత్తా హరిని ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి ప్రశంసాపత్రం అందజేశారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ క్షేత్రప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, ప్రముఖ విద్యావేత్త ప్రొ. లతీఫ్ కుట్టీ, ప్రముఖ సాహితీవేత్తలు అబ్దుల్ రజాహుస్సేన్, ఈతకోట సుబ్బారావు, విశాలాక్షి వృద్ధాశ్రమ నిర్వాహకులు కోసూరు రత్నం, డాక్టర్ బిడిగె ఉమేష్, డా. రమేష్, డా. గోపీకృష్ణ, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి అరవ జయపాల్, పలువురు కవులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవుల పరిరక్షణ కొరకు
ఒక "యాప్" ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్" రాష్ట్ర స్థాయి సమావేశం విజయవాడలో లెమన్ ట్రీ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలోఆంధ్రప్రదేశ్ లో అనేక దశాబ్దాలుగా ఉన్న క్రైస్తవ సమస్యలు పరిష్కారించి క్రైస్తవులు "నిర్భయంగా జీవించకడానికి "అనుకూలంగా చట్టాలు తేవాలని, మహిళల రక్షణకు ఏవిధంగా" దిశ "యాప్ ఉందో అదేవిధంగా క్రైస్తవుల ఆస్తి, మాన, హక్కుల పరిరక్షణ కొరకు ఒక యాప్ ఏర్పాటు చేయాలని, క్రిస్టియన్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందించాలని తీర్మానం చేయడం జరిగింది రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వాలనిప్రార్ధనలు చేయడంజరిగింది. ఈకార్యక్రమములో రాష్ట్ర అధ్యక్షులు డా ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి రెవ డా.జీవన్ కుమార్ , జేమ్స్ ,26 జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. అని నెల్లూరు జిల్లా అధ్యక్షులు రెవ డా రాజశేఖర్ దాసరి. ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు

జగనన్నతోనే సంక్షేమ పథకాలు:మేకపాటి

విశాలాంధ్ర–జలదంకి: ముఖ్యమంత్రిగా మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తేనే కులమత పార్టీలకు అతీతంగా, అర్హత ప్రాధాన్యంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుతాయని వైయస్సార్సీపి ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జలదంకి మండలంలోని కర్మోలు వారి పాలెం, గట్టుపల్లి గ్రామాలలో వైఎస్ఆర్సిపి విజయ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి ని ఆశీర్వదించాలని, అలాగే ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి కి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయసాయిరెడ్డి ఎంపీ అయితే నెల్లూరు జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జలదంకి మండలం కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, గట్టుపల్లి సర్పంచ్ కాకాని ప్రశాంతి,రావి ప్రసాద్, కాకాని మహిదేవయ్య, బాబుల్ రెడ్డి, మండలంలోని పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది పులి బలరామయ్య మృతి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:పులి బలరామయ్య పులి సంజీవయ్య, చిన్నమ్మ పెద్ద కుమారుడు పులి బలరామయ్య 1938వ సంవత్సరములో నెల్లూరు నగరంలో జన్మించినాడు. బి ఏ, బి ఎల్ పూర్తిచేసి అప్పటిలో న్యాయవాదైన రంగనాథం దగ్గర జూనియర్ గా ప్రాక్టీస్ మొదలుపెట్టి అంచలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగారు సిపిఎం పార్టీతో ఉంటూ పార్టీ కేసులను పేదల కేసులకు ప్రాధాన్యతిస్తూ కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ ఉంటున్నారు. నెల్లూరు నగరంలో ఆరు సంవత్సరాలపాటు పబ్లిక్ ప్రాసికూటర్ గా ప్రజలకు సేవలు అందించినారు టిఫిన్ పార్టీ తరపున సర్వేపల్లి నియోజకవర్గం లో శాసనసభ్యుడిగా పోటీ చేసి ఓటమిపాలైనాడు వారి ఆఫీసు నుండి సుమారు 50 మంది జూనియర్ న్యాయవాదు తర్ఫీదు అయ్యి జిల్లాలోనే వివిధ బారు అసోసియేషన్‌లలో ఇప్పుడు ప్రముఖ న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈయన దగ్గర జూనియర్‌లుగా తర్ఫీదు అయి సుమారు పదిమంది పైనే జూనియర్ సివిల్ జడ్జిలుగా జిల్లా న్యాయ మూర్తులుగా వివిధ ప్రాంతాల ఉన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా పులి బలరామయ్య పేదల పక్షాన కేసులు వాదించి పేదల న్యాయవాదిగా పేరు ప్రసిద్దులు గ్రహించినారు ప్రస్తుతం ఈయన వయసు 86 సంవత్సరములు వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నము ఒకటిన్నర గంటలకు మరణించారు.